సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు 8

## పేదరిక నిర్మూలనే ఎజెండాగా విజన్-2047 ఆవిష్కరణ

### ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 23, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని సహజ వనరులను వినియోగించుకుంటూ, రాష్ట్ర స్థితిగతులు పూర్తిగా మార్చేలా స్వర్ణాంధ్ర ప్రదేశ్ -2047 పేరుతో 10 సూత్రాల ప్రణాళికను టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధం చేసిందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి ప్రాంతానికీ ప్రయోజనం కలిగేలా.. సహజ వనరులను అభివృద్ధికి ఉపయోగించుకునేలా మిగతా 2లో...

# క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత



- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- ఏకగ్రీవంగా ఎన్నికైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్‌గా యలవర్తి బాధ్యతలు
- నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ సీడబ్ల్యూసీ చైర్మన్ రావి
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేలా తమ కమిటీ పని చేస్తుంది
- వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు

**నందివాడ, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో క్రీడలకు అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ సీడబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. శనివారం జరిగిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల్లో వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం అధికారికంగా ప్రకటించారు.. ముందుగా నియామక పత్రాలు అందజేసిన ఎలక్షన్ ఆఫీసర్.. అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్, పర్వతనేని జగన్మోహన్రావు విగ్రహాలకు ఎమ్మెల్యే రాము,రావి,యలవర్తి, నూతన కమిటీ సభ్యులు పూలమాలలతో నివాళులర్పించారు. వైస్ చైర్మన్ యలవర్తి, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము, రావి, పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా 2

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



- 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి
- ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్

**పెడన, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చట్టాలపై కూడా ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ అన్నారు. ఈ మేరకువార్షిక తనిఖీలలో భాగంగా జిల్లాలో పర్యటించిన ఐజీ అశోక్ కుమార్ శనివారం పెడన పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఐజీకి జిల్లా ఎస్పీ గంగాధర్ రావు పూల బొకేతో ఆహ్వానించారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ గంగాధర్ రావుకు గౌరవవందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ స్టేషన్ సందర్శన లో భాగంగా ఐజీ స్టేషన్ రికార్డులను తనిఖీ చేపట్టి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సై సత్యనారాయణకు సూచించారు. పెడనలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ లేదని, వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా జరిగిన ఘటనలు తప్ప ఇంకేటువంటి అవాంఛనీయ ఘటనలు పెడనలో చోటు చేసుకోలేదని తెలిపారు. ఆ ఘటలను సైతం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చాకచక్యంగా పరిష్కరించారన్నారు. సైబర్ నేరాలపై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు లోనైనవారు 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న మిగతా 2లో...

## ఎలాంటి ఫిర్యాదులకు తావు ఇవ్వద్దు

- ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేయండి
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఫోటో ఓటర్ల జాబితాను ఏలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బిఎల్వోలను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన చల్లపల్లిలో ఎస్.ఆర్.వై.ఎస్.పి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 61,62, 63 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారాలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలలో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులపై దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నడుస్తున్న నేపథ్యంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించాక ఏమైనా దరఖాస్తు ఫారంలు 6,7,8 వచ్చాయా అని కలెక్టర్ విచారించారు. దరఖాస్తులు ఏమీ రాలేదని, మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## పేదరిక నిర్మూలనే ఎజెండాగా విజన్-2047 ఆవిష్కరణ

ఈ దశ సూత్రాలను రూపొందించారన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ఆవిష్కరించిన విజన్-2047లో.. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన ప్రధాన ఎజెండాగా ఉన్నాయన్నారు. నైపుణ్యం గల మానవ వనరుల అభివృద్ధి, ప్రపంచస్థాయి ఉత్తమ రవాణా సదుపాయలు, డీప్‌టెక్ పరిజ్ఞానానికి పెద్ద పీట వేశారని వివరించారు. తంగిరాల సౌమ్య ను కలిసిన కూటమి నేతలు, అధికారులు కలిశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా శాసనసభలో చీఫ్ విప్ సహా విప్‌లుగా 16 మందిని, శాసన మండలిలో చీఫ్ విప్ సహా నలుగురిని విప్‌లుగా ప్రభుత్వం నియమించిన సంగతి విదితమే. రాష్ట్ర విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను శనివారం కూటమి నేతలు, అధికారులు కాకానీ నగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తంగిరాల సౌమ్యను ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల దుస్సాలువాతో సత్క రించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.నాపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా అన్నారు.నాపై పెట్టిన నమ్మకం మేరకు సమర్థంగా నిరూపించుకుని సేవలు అందిస్తానని ప్రభుత్వ విప్, ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పార్టీకి, కూటమి పక్షాలకు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువస్తానని స్పష్టం చేసారు.

## ఎలాంటి ఫిర్యాదులకు తావు ఇవ్వద్దు

చాలామంది ఓటర్లు ఎక్కువగా ఆన్లైన్లోనే దరఖాస్తులు పెట్టుకుంటున్నారని బివిఎల్వోలు కలెక్టర్ కు సమాధానం చెప్పారు. అనంతరం స్వచ్ఛ సుందర చల్లపల్లిలో భాగంగా ఏర్పాటుచేసిన సామూహిక టాయిలెట్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రోజుకు ఎంతమంది ఈ టాయిలెట్లను వినియోగించుకుంటున్నారని, ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అక్కడి వాచ్ మ్యాన్ ను అడగగా రోజుకు 300 మంది దాకా వస్తుంటారని ఒక్కొక్కరి నుండి 5 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని ఇస్తున్నా రని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చల్లపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీలత బివిఎల్వోలు ఎం గోపాలకృష్ణ జి రాజేంద్ర ఎం డి ఆంజనేయులు ఆర్ ఐ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



గంజాయి రవాణా దృష్ట్యా జిల్లా నలుమూలల చెక్ పోస్టులను ఏర్పా టు చేసి తనిఖీలు చేపడుతున్నామని, రోజు రోజుకి పెరిగిపోతున్న పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించామని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో జరిగిన దొంగతనాల కేసులను చేదించడంలో పెదన పోలీసుల పాత్ర కీలకమని తెలియజేశారు. దొంగతనాలకు గురైన ద్విచక్ర వాహనాలను రాష్ట్ర నలుమూలలనుంచి రికవరీ చేశారనిఅన్నారు. ఈ తనికెలలో అశోక్ కుమార్ తో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, బందరు రూరల్ డి.ఎస్.పి, సర్కిల్ ఇన్స్పెక్టర్, బంటుమిల్లి, గూడూరు సబ్ ఇన్స్పెక్టర్లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు రోడ్ షో ముద్దాయిల అరెస్టు



నందిగామ, నవంబర్ 23, మేజర్ న్యూస్: నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో దాడి కేసులో శనివారం ఎసిపి తిలక్, సీఐ వైవియల్ నాయుడు, రూరల్ సీఐ చావన్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి తిలక్ మాట్లాడుతూ ది.04-11-2022 తేదిన సాయంత్రం 06.00 గంటల సమయంలో నారా చంద్ర బాబు నాయుడు బాదుడే బాదుడు కార్య క్రమం లో భాగం గా నందిగామ టౌన్ లో రోడ్ షో నిర్వహించారు. సదరు రోడ్డు షో నందిగామలో ఉన్న గాంధీ సెంటర్ వద్దకు వచ్చేసరికి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు కరెంట్ తీసి నారా చంద్రబాబు ని చంపాలి అనే ఉద్యేశంతో రాయి విసరగ అది ప్రక్కకు తప్పి చంద్రబాబు నాయిడు ప్రక్కన ఉన్న సి ఎస్ ఓ కె మధు సుధానరావు గద్దం కు తగిలి రక్త గాయం అయింది. అప్పుడు సి ఎస్ ఓ ఇచ్చిన రిపోర్ట్ పై కేసు క్రైమ్ నెంబర్ 575/2022, యూఎస్ 324 ఐపిసి ఆఫ్ నందిగామ పిఎస్ నమోదు చేసి దాని మీద దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను సేకరించి శనివారం నాడు సదరు కేసుని 120(బి), 147, 307, 324, 323, 332, 353 ఆర్/డబ్ల్యూ 149 ఐటీపీ ఆల్టర్ చేసిన నలుగురు ముద్దయిలు కన్నెగంటి సజ్జన్ రావు, బెజవాడ కార్తీక్, పరిమి కిషోర్, మార్త శ్రీను లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు సిజ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు వచ్చినట్లు తెలిపారు.

# క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత





(మొదటిపేజీ తరువాయి)

ఆవిర్భవించిన ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావడంలో మనం దరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్టేడియం కమి టీకు...ఏకగ్రీవంగా ఎన్నికైన యలవర్తి ప్యానల్ కమిటీ సభ్యులకు ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో స్టేడియం అభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిడబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఎందరో మహానుభావులు పనిచేశారన్నారు. రాబోవు రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలను ప్రోత్సహించేలా విరివిగా క్రీడా పోటీలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు రావి సూచించారు. ఈ సందర్భంగా కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహానుభావులు ఆకాంక్షలకు అనుగుణంగా... యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ.. మట్టిలో మాణిక్యాలను గుర్తించేలా.. తమ కమిటీ పని చేస్తుందన్నారు. ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి.. స్టేడియం కీర్తి ప్రతిష్టలు దశ దిశలా వ్యాపించేలా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లను కూటమి నేతలు, అభిమానులు గజ మాలలతో ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన అట్లూరి భవాని ప్రసాద్, గోగినేని వెంకటరత్నం, గుండిమెడ రాఘవేంద్రరావు, మున్నలూరి లక్ష్మీనారావు, మాగంటి వీరభద్రరావు, ప్రవీణ్ కుమార్ జైన్, దోప్పలపూడి రవి, వల్లభనేని ప్రసాద్, పర్వతనేని రూపలావణ్య, పొట్లూరి వంశీ కృష్ణ, నల్లా రత్న శేఖర్, అట్లూరి శ్రీదేవిలను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు చింతయ్య,విర్ల వెంకటేశ్వరరావు, వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్ మోహన్ రావు, పొట్లూరి కృష్ణారావు, అల్లాడ శ్రీనివాస్, నేషనల్ కోకో రిఫరీ మదక ప్రసాద్, స్టేడియం జిమ్ కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉద్యోగులు, వివిధ క్రీడా విభాగాల కోచ్ లు, క్రీడాకారులు, కూటమి పార్టీల నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

**విజయవాడ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సీఎం....ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## ప్రధాని మోదీకి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం

**విజయవాడ మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలో మహాయుతి (ఎన్డీయే) కూటమి గ్రాండ్ విక్టరీ సాధించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించి, మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనుండడం పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు కూడా చంద్రబాబు కంగ్రాట్స్ చెప్పారు. ఈ విజయం ఎన్డీయే పాలనకు, మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమని అభివర్ణించారు.

# నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటు



### సంస్మరణ సభలో స్వాతంత్ర సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజి నివాళి

### ఉక్కు మహిళ నరసాయమ్మ పుస్తకావిష్కరణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటు అని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజి నివాళులర్పించారు. శనివారం దివంగత నరసాయమ్మ సంస్మరణ సభ విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న ఆమె స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన సత్యానంద యాజి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఈ సందర్భంగా ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన "ఉక్కు మహిళ నరసాయమ్మ" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యానంద యాజి మాట్లాడుతూ నరసాయమ్మ మృతితో దేశం యొక్క గొప్ప సమరయోధురాలిని కోల్పోయిందని నివాళు లర్పించారు. నరసాయమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం నరసాయమ్మ తన వంతు కృషి చేశారని చెప్పారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారం కోసం నరసాయమ్మ కృషి చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి స్వాతంత్ర సమర యోధులకు 26 వేల రూపాయల పెన్షన్ వచ్చేలా కృషి చేశారని వివరించారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో నరసాయమ్మను జైలులో నిర్బంధించారని, ఆ సమయంలోనే ఆమె రాంపిళ్ల జయప్రకాష్ కు జన్మనిచ్చారని చెప్పారు. ఆమె జీవితం ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ,రాంపిళ్ల గౌరి శివశంకర్, కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం జనరల్ సెక్రెటరీ మోత్కూరి వెంకటేశ్వరరావు, ఖమ్మం కు చెందిన సమరయోధులు వెంకటేశ్వరరావు, స్వాతంత్ర సమరయోధుల వారసులసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఈగల మల్లేశం, పంజాబ్ కు చెందిన ప్రిన్స్,ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, బైపిళ్ల చాముండేశ్వరి దేవి, తమ్మిన హనుమ, సయ్యద్ అప్పలస్వామి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ లు రామయ్య, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంప్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవటానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో ప్రజలు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్నారు. శనివారం ఉదయం, మహిళా మాంటిసోరి కళాశాల, బిషప్ హజరయ్య పాఠశాల గల పోలింగ్ బూతులను ఇంచార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, సెంట్రల్ ఎలక్ట్రాల్ ఆఫీసర్ కమిషనర్ ధ్యానచంద్ర, ఈస్ట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ కే చైతన్యకుమార్ తో పర్యటించి అక్కడ జరుగుతున్న ఓటర్ నమోదు క్యాంపెయిన్‌ను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఎలక్టోరల్ అధికారి సూచనలు, ఉత్తర్వుల ప్రకారం 09.10.2024 (శనివారం), 10.10.2024(ఆదివారం), 23.11.2024 (శనివారం), 24.11.2024 (ఆదివారం) సంబంధిత పోలింగ్ స్టేషన్ల యొక్క పరిధిలో ఓటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించవలసినదిగా ఆదేశించారు. కావున, సదరు ఆదేశాల ప్రకారం ది.09.10.2024(శనివారం), 10.10.2024 (ఆదివారం), 23.11.2024 (శనివారం) తేదీన విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 80-సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము పరిధిలోని పోలింగ్ స్టేషన్లు 1 నుండి 267 పోలింగ్ కేంద్రములలో ఓటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించటమైనది. అవగాహన సదస్సులో స్థానిక ప్రజలు సంబంధిత పోలింగ్ స్టేషనునకు వెళ్ళి ఓటర్ జాబితాను పరిశీలించుకొనవలసినదిగా కోరడమైనది. క్రొత్తగా ఓటర్ గా నమోదు కొరకు, ఓటర్ జాబితాలో తప్పులు, మరణించిన, వేరే ప్రదేశమునకు మారిపోయిన సంబంధిత ఫారములను పూర్తి చేసి ఇచ్చిన పిమ్మట పరిశీలించి తదుపరి చర్యలు గైకొనబడునని తెలియపరచడమైనది. ఉదయము 10 గంటల నుండి సాయంత్రము 05 గంటల వరకు సంబంధిత బూతు లెవల్ అధికారి పోలింగ్ స్టేషన్ లో అందుబాటులో ఉండుటకు నిర్దేశించగా. స్థానిక ప్రజలు సంబంధిత పోలింగ్ స్టేషనునకు వెళ్ళి ఓటర్ జాబితాను పరిశీలించుకొనవలసినదిగా కోరడమైనది. క్రొత్తగా ఓటర్ గా నమోదు కొరకు, ఓటర్ జాబితాలో తప్పులు, మరణించిన, వేరే ప్రదేశమునకు మారిపోయిన సంబంధిత ఫారములను పూర్తిచేసి ఇచ్చిన పిమ్మట పరిశీలించి తదుపరి చర్యలు గైకొనబడునని తెలియపరచడమైనది. 18 సంవత్సరాలు నిండినట్లయితే, కొత్త ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఇప్పుడు సంవత్సరానికి నాలుగు అవకాశాలు ఉన్నాయని, జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండినట్లయితే నవంబర్ 28వ తేదీ వరకు జరిగే ఈ క్యాంపెయిన్ లో ప్రతి పోలింగ్ బూత్ లో ఫామ్ 6 నింపి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఓటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు లో భాగంగా గౌరవనీయ శ్రీయుత వివేక్ యాదవ్, ప్రధాన ఎన్నికల నిర్వహణ అధికారి ఆంధ్ర ప్రదేశ్ వారు క్షేత్ర స్థాయి పరిశీలన చేయుటకు 80-విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో గల బిషప్ అజరయ్య స్కూల్, కాలేజిలో ఏర్పరించిన 11 పోలింగ్ కేంద్రములను సందర్శించటమైనది. సందర్శన లో భాగంగా, బూత్ లెవెల్ అధికారులకు సూచనలు చేసినారు, ఈ కార్యక్రమములో నిధి మీన, జిల్లా ఎన్నికల అధికారి, ఇంచార్జి కలెక్టర్ యన్ టి.ఆర్ జిల్లా, విజయవాడ వారు, ధ్యానచంద్ర సెంట్రల్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమీషనర్ విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారు, కె. చైతన్య ఈస్ట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 80-సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము పరిధిలోని పోలింగ్ స్టేషన్లు (1 నుండి 267) పరిధిలోని ప్రజలు సదరు ప్రత్యేక అవగాహన సదస్సును పూర్తిగా వినియోగించుకొనవలసినదిగా కోరారు. ఓటర్ జాబితాలోని కొత్త ఓటర్లను నమోదు చేసుకునేందుకు ఆన్లైన్ లో %షషు.అజంజూ.ఆఅ, షషు.ఎవశ్ఞఅన్ప్త్రీఞ.అఆష.ఆఅ% దరఖాస్తు చేసుకోగలరని, మోటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా కొత్త ఓటర్లను నమోదు చేయగలరని లేదా ఆఫ్లైన్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవెల్ అధికారికి లేదా ఈ ఆర్ ఓ, ఏ ఈ ఆర్ ఓ కార్యాలయాన్ని సంప్రదించగలరని తెలిపారు. కొత్తగా ఓటర్ దరఖాస్తు చేసుకోవడానికి ఫామ్ 6 ను, పేరును డిలీట్ చేసుకునేందుకు ఫార్మ్ 7 ను, ఓటర్ కార్డులో చిరునామా మార్పు కొరకు ఫామ్ 8 ని నింపి, ఈ కాంపెయిన్ లో అందించవచ్చని తెలిపారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, తాసిల్దార్లు, బూతు లెవెల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణి ప్రియదర్శన్ బ్రాండ్ అంబాసిడర్‌గా టాల్కమ్ పౌడర్‌ను తిరిగి తెచ్చిన యార్డ్లీ లండన్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** 254 ఏళ్ల పురాతన సువాసన, వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్ యార్డ్లీ లండన్, ఇప్పుడు తన సిగ్నేచర్ పెర్ఫ్యూమ్డ్ బ్యూటీ టాల్క్ రేంజ్‌ని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రకటించింది. సొగసైన, సమకాలీన డిజైన్‌తో, ఈ కలెక్షన్ నేటి ఆధునిక, ముందంజలో ఉన్న మహిళలను ఆకర్షించేలా రూపొందించగా, ఇది కాలాతీతంగా యార్డ్లీ సొగసును, నాణ్యతను కొనసాగిస్తుంది. దక్షిణ భారత సినిమాలలో తన ముగ్ధతతో గుర్తింపు దక్కించుకున్న కళ్యాణి ప్రియదర్శన్ యార్డ్లీ టాల్క్ శ్రేణికి కొత్త రూపంగా తెరముందుకు వస్తున్నారు. తాజా టీవీసీలో, కళ్యాణి స్టెప్ అప్ ఆలోచనను ఉదహరిస్తూ, టాల్క్ తన విశ్వాసాన్ని, దినచర్యను ఎలా మార్చుతుందో తెలియజేసింది.

## కల్లుగీత కార్మికుల ఉద్యమ పితామహులు రాఘవయ్య మృతి



విజయవాడ, మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా కల్లుగీత కార్మికుల ఉద్యమ పితామహులు జంపాన రాఘవయ్య శనివారం సాయంత్రం కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామం స్వగృహంలో పరమపదించారు. నాలుగు దశాబ్దాల కాలం పాటు రాష్ట్రంలోని జిల్లాలోని కల్లుగీత కార్మికుల సమస్యలపై సమస్యలపై జంపాన రాఘవయ్య విశేష కృషి చేశారు. రాఘవయ్య అంతిమయాత్ర నేడు అనగా ఆదివారం 10 గంటలకు స్వగృహం నుండి బయలుదేరునని ఆయన కుటుంబీకులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**కంచికచర్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ :** స్థానిక జుజ్జూరు రోడ్డులో పెట్రోల్ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పొన్నవరం గ్రామానికి చెందిన కాటూరి వెంకటేశ్వరరావు (24) మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై వెంకటేశ్వరరావు కంచికచర్ల నుండి పొన్నవరం వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వాహనంపై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారులు పఠనాన్ని అలవరుచుకోవాలి

### గ్రంథాలయ అధికారి కృపానందం



**గన్నవరం, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** చిన్న నాటి నుంచే గ్రంథాలయాలకు రావాలని అధికారి కృపానందం అన్నారు. మండలంలోని పురుషోత్తపట్నం శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠనంలో రాణించిన డి.సాత్వికు్కు శనివారం మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా కృపానందం మాట్లాడుతూ చిన్నారులు పుస్తక పఠనం అలవరుచుకోవాలన్నారు. చదువుతో పాటు గ్రంథాలయాలకు వెళుతూ వాటి విలువలను తెలుసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం బుక్ రీడింగ్లో రాణించిన విద్యార్థి దొండపాటి సాత్వికు్కు టౌన్ గ్రంథాలయ అధికారి కృపానందం అందజేశారు. గుమ్మడి వెంకట్రామయ్య, కొణసాని నాగభూషణం, యలమంచిలి ప్రసాదరావు, రికార్డు అసిస్టెంట్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని కూటమి ప్రభుత్వం కాపాడుతుంది

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 23, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని బాధితులకు ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం కాకానీ నగర్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆపరేషన్, వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం మంజూరు చేసిన రూ:58,29,169/-ల చెక్కులను 46 మందికి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ఈ సహాయనిధి ద్వారా సుమారు 46 మంది జీవితాలు నిలబడుతున్నాయన్నారు. కార్యక్రమంలో చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాలతో పాటు పట్టణ పార్టీకి చెందిన నేతలు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని ట్రెండ్ పనిచేసింది



**కోడూరు మేజర్ న్యూస్ :** పాత్రికేయులతో జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తరహాలో మహారాష్ట్ర ఎన్నికల్లోను పవన్ కళ్యాణ్ ట్రెండ్ విజయవంతంగా పనిచేసిందని ఆయన ప్రచారం చేసిన ప్రతి స్థానంలో మహాయతి కూటమి సభ్యులు విజయం సాధించడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర తెలంగాణలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రేజ్ పెంచుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో జాతీయస్థాయి రాజకీయాల్లోనూ పవన్ కళ్యాణ్ రాణించి తిరుగులేని రాజకీయ నేతగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమ్మవారి సేవలో విరక్తి శ్రీనివాస్



**కోడూరు మేజర్ న్యూస్ :** మాచవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుంద రీదేవి, రామేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వికుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాగా గ్రామపెద్దలు శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ చంద్ర, వర్రే బస్వారావు, బర్మా శ్రీను, పున్నయ్య, మాచవరం గ్రామస్తులు తోట నాగేశ్వర్ రావు, మెండు రంగారావు, సిర్విశెట్టి దుర్గారావు, రెడ్రౌతు రామ్మోహన్ రావు, విస్సంశెట్టి వీరబాబు తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల పైప్ లైన్ పనులు వేగవంతం చేయాలి

**ఏ.కొండూరు, నవంబర్ 23 మేజర్ న్యూస్:** కృష్ణా జలాల పైప్ లైన్ పనులు వేగవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పేర్కొన్నారు. మండలంలోని చీమలపాడు గ్రామంలో శనివారం మండల కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కార్యదర్శిగా మేకల డేవిడ్ అనారోగ్యానికి గురికావడంతో వారి స్థానంలో ఏ కొండూరు తాత్కాలిక మండల కార్యదర్శిగా ఎం వెంకటేశ్వర్రావును సమావేశం లో ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వారితోపాటు మండల కమిటీ సభ్యులుగా దాడి ఆదినారాయణ, కే కృష్ణ, పి మోహన్ రావు, షేక్ కరీముల్లా కమిటీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు బి రాయప్ప వ్యవసాయ సంఘం ప్రధాన జిల్లా కార్యదర్శి సివెంకటేశ్వరరావు నియోజవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, పలువురు పాల్గొన్నారు.

## మునియ్యకు ఎమ్మెల్యే సన్మానం



**ఏ.కొండూరు, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన వాసం మునియకు తిరువూరు ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస రావు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శ్రీనివాసరావుకు మునియ్య కృతజ్ఞతలు తెలిపారు.



## కుక్కలా.... క్రూరమృగాలా..!

### వీధికుక్కలతో వణుకుతున్న గ్రామస్తులు

### భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళలు, చిన్నారులు, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని వీధి కుక్కలు దాడులు చేయడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బయటకు వెళ్లే సమయంలో వీధిలో కుక్కలు ఉన్నాయంటే చాలు వామ్మో కుక్కలు అంటూ అటు వైపునకు వెళ్లకుండా ఉండే పరిస్థితి నెలకొంది. చిన్నా, పెద్ద అని తేడా లేకుండా అందిరపై దాడి చేస్తూ వీధికుక్కులు రెచ్చిపోతున్నాయి. జి.కొండూరులో వీధి కుక్కలు శుక్రవారం ఓ బాలునిపై దాడి చేశాయి. పినపాక రోడ్డులో నివాసం ఉంటున్న గుర్రం చరణ్ సాయి వెంకట్ (8) కుక్కల దాడిలో గాయపడ్డాడు. విచక్షణా రహితంగా కరిచాయని బాలుని తల్లిదండ్రులు తెలిపారు. రోడ్లపై తిరుగుతూ క్రూర మృగాల్లా చిన్న పిల్లలపై దాడి చేస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల్ని నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోలుకొండ హై స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన



**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలో పోలుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై నందివాడ ఎస్.ఐ కె శ్రీనివాసరావు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఆడపిల్లల పట్ల గౌరవంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఆడపిల్లలకు ప్రతి విషయాన్ని మీ తల్లిదండ్రులకి తెలియజేయాలన్నారు. మైనర్ వివాహాలు జరిపినా, జరిపించడానికి ప్రయత్నం చేసినా సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ గురించి, కాల్ 112 గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. ఆకతాయిలు అల్లరి మూకలు ఎవరినైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థి విద్యార్థులను ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకోండి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణ ప్రాంతంలోని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించుకోవాలని తద్వారా వచ్చే రూ.5,00,000ల బీమా పాలసీనీ పొందవచ్చు అన్నారుమైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓర్సు గంగరాజు, అట్ల తిరుపతిరావు, బూత్ కన్వీనర్ గంగ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రం బీజేపీ అఖండ విజయం సాధించడం పట్లహర్షం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహా రాష్ట్రంలో బీజేపీ అఖండ విజయం పట్ల హర్షం శనివారం సాయంత్రం బి జె పి కార్యాలయంలో మహారాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో బీజేపీ అఖండ విజయం సాధించడం పట్ల నాయకులు కార్యకర్తలు సంతోషం వెలిబుచ్చారు. అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఎంత విష ప్రచారం చేసిన ప్రజలు దేశ అభివృద్ధి పట్ల నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల అమితమైన విశ్వాసంతో బీజేపీకి ఘనమైన విజయం అందించారని ఇంతటి విజయం చేకూర్చిన ప్రజలకు బీజేపీ కార్యకర్తలు నాయకులు అందరికీ ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు.అలాగే జార?ండ్లో బీజేపీకి అత్యధిక శాతం ఓట్లు వేసినందుకు హర్షం తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి పుప్పాల రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు పంతం గజేంద్ర, ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు మంచి సంబంధాలు కలిగి ఉన్నందువల్ల, అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం అవడం వల్ల నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల విశ్వాసంతో అఖండ విజయం చేకూర్చారని ఇది బీజేపీ పట్ల ప్రజలకు విశ్వాసం ఉందని, తెలియజేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, వై వి ఆర్ పాండురంగారావు, సూరి శెట్టి హరికృష్ణ,మత్తి వెంకటేశ్వరరావు మాదిరెడ్డి రెడ్డి సతీష్,కెవి రామారావు, విన్నకోట సుబ్బారావు వేమూరి వెంకటరమణ,ఎన్ అమ్మాజి, బాకీ విజయ, వెన్నాఫణి రాజ్, కటకం ఆంజనేయులు,సలాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్రిత సాయి కళాశాల మోవేట్ టెక్నాలజీస్ మధ్య ఇండస్ట్రీ అకడమియా ఒడంబడిక



**కంచికచర్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల చెన్నై కి చెందిన మోవేట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మల్టీ నేషనల్ సాఫ్ట్ వేర్ కంపెనీ తో ఇండస్ట్రీ- అకడమియా ఎంగేజ్మెంట్ (మెమోరాండం ఆఫ్ అండర్ టేకింగ్) ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ మోహన్ రావు శనివారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారాతమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. 2024-25 బ్యాచ్ విద్యార్థుల లో ఇప్పటికే 306 మంది ఉద్యోగాలు సాధించారని స్పష్టం చేశారు. ప్రస్తుతం మారుతున్న సాంకేతికతతో పాటు నూతన టెక్నాలజీ, అడ్వాన్స్ లాబ్స్ ద్వారా శిక్షణ యిస్తూ, విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం విద్యార్థులకు బి.టెక్ మూడవ సంవత్సరం లోనే కళాశాలలో కంపెనీ తరుపున ఇండస్ట్రీ అవసరాలకు తగినట్లుగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. తద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులను ఎంపిక చేసి ఉపాధి కల్పించటం జరుగుతుందని తెలియ చేసారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని ప్లేస్ మెంట్స్ లో సత్తా చాటాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.చిరంజీవి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.



## వ్యాసరచన పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థినికి ప్రథమ స్థానం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భగవాన్ సత్యసాయి 99వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో భాగంగా స్థానిక త్యాగరాజ గాన మందిరంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బండి నాగ సౌమ్య ప్రథమ స్థానం సాధించింది. ఈ మేరకు శనివారం సత్యసాయి సేవా సమితి ప్రతినిధి సనకా నాగమునీశ్వర రావు అందచేసిన బహుమతులతో కళాశాల ప్రిన్సిపాల్ రేఖా రాణి చేతుల మీదుగా నాగ సౌమ్యకు అందచేసారు..ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు సుబ్బారావు, డి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీ నుంచి ఉపాధి హామీ పథకం గ్రామ సభలు

**ఏ.కొండూరు, నవంబర్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు శనివారం తెలిపారు. ఈ గ్రామ సభల ద్వారా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేసే పనులను గుర్తించి గ్రామ పంచాయితీల ద్వారా ఆమోదించనున్నట్లు తెలిపారు. జాబ్ కార్డులను పరిశీలించి మృతి చెందిన వారి జాబ్ కార్డులను తొలగించి అవసరమైన వారికి జాబ్ కార్డులు మంజూరు చేస్తారన్నారు. 25వ తేదీన ఏ కొండూరు తండా, గొల్లమండల, గొల్లమండల తండా, గోపాలపురం, 26న చీమలపాడు, జీలకుంట, మాధవరం, పెదతాండ, రేపూడి తండా, 27న కెసిఆతండా, కోడూరు, కృష్ణారావు పాలెం, రేపూడి, వల్లంపట్ల, 28న కుమ్మరి కుంట్ల,మారేపల్లి, మత్రియ తండ, పోలిశెట్టిపాడు, 29న రామచంద్రపురం, ఏ కొండూరు, ఖమ్మంపాడు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## హైందవ శంఖారావం తరలిరండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా హిందువుల మనోభావాలను, సమస్యలను అర్థంచేసుకుని ప్రభుత్వాలు వెంటనే స్పందించాలనే లక్ష్యంతో జనవరి 5న విజయవాడ లో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని కోరుతూ గ్రామ గ్రామాన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. బహిరంగ సభకు విశ్వ హిందు పరిషత్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ పిలుపు మేరకు హైందవ శంకరావం సంబందించిన కరపత్రాలను స్థానిక ప్రభుత్వ కాలేజీ క్రీడా మైదానంలో విద్యార్థులకు విశ్రాంతి ఉద్యోగులకు కరపత్రాలు అందజేసారు జిల్లా కార్యదర్శి లింగంబసవశంకరరావు, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ చార్యులు అన్నపరెడ్డి కృష్ణజిల్లా ప్రముఖ్ బచ్చు శ్రీహరి, మోపిదేవి ఖండ అధ్యక్షులు అర్జాఏడుకొండలు, ప్రఖండ ప్రముఖులు కమ్మిలి సుబ్రమణ్యం, విజయ్ కుమార్, ఐ ఎస్ వి ప్రసాద్ విశ్వహిందూ పరిషత్ సభ్యులు తోపాటు ప్రముఖ వ్యాపారవేత్త పర్చూరి దుర్గాప్రసాద్ హిందూ బంధు అభిమానులు పాల్గొన్నారు.

## మూడు నెలలైనా పింఛన్ పొందే అవకాశం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పింఛను దారులు ఏదైనా కారణం చేత ఒక నెలలో పింఛన్ పొందలేకపోతే మూడు నెలలైనా పెన్షన్ పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఎంపీడీవో ఏం మరియా దేవి తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు పొందే లబ్ధిదారులు అనారోగ్యంతో ఇతర ప్రాంతాల్లో ఉండి పింఛన్ పొందలేకపోతే రెండు నెలల తర్వాత మూడో నెలలో లబ్ధిదారులకు పింఛన్ అందజేయనున్నట్లు చెప్పారు ఈ మేరకు ప్రభుత్వం ఒక సర్కిల్ విడుదల చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఇది నవంబర్ 1ు 2024 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు అదేవిధంగా ఒకటి డిసెంబర్ 2024 నుండి విడుదల చేయబడు తుందని చెప్పారు. అదే విధంగా1 నవంబర్ 2024 తేదీ అనంతరం పింఛను దారుడు మరణించిన ఆ పింఛను సంబంధిత వ్యక్తి మరణించిన ధ్రుపత్రం పరిశీలించి తదుపరి నెల 15వ తేదీ లోపు స్పాస్ పింఛన్ అందజేయబడుతుందని ఎంపీడీవో తెలిపారు.

# వాసవి క్లబ్‌ల సేవలు అభినందనీయం





**పామర్రు నవంబర్ 23 మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయంగా ఉన్నాయని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త గణేష్ బాబు పేర్కొన్నారు. పామర్రు వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనితలను ఆయన శనివారం అధికారికంగా సందర్శించారు. ఈ సందర్భం గా ఆ యొక్క క్లబ్బులు పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు, వృద్ధులకు, విద్యార్థులకు వాసవి క్లబ్‌ల తరపున అందిస్తున్న సేవా కార్యక్రమాలు బాగు న్నాయని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ముందుగా వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, ఆలయ ప్రాంగ ణం లో సిమెంట్ బెంచిలను ఏర్పాటు చేశారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు, 100మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, వృద్ధులకు పింఛన్లు, చీర లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ విద్యా నిధికి 25వేల రూపాయలు విరాళం అందించిన వాసవి క్లబ్ అధ్యక్షుడు ఘంటసాల త్రివిక్రమ సాయికుమార్ దంపతులను సత్కరించారు. అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో బియ్యం, సరుకులు అందించి అక్కడ ఉన్న వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఘంటసాల త్రివిక్రమ సాయికుమార్, చిన్నం మురళి సుధాకర్, కంచర్ల వీర జనార్దన్ రావు, వాసవి క్లబ్ వనిత అధ్యక్ష కార్యదర్శులు ఘంటసాల హరినాధ వెంకట సునీత, చిన్నం జయలక్ష్మి, కంచర్ల ఉషారాణి లతోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘస్తులు పాల్గొన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రాతః కాల అభిషేకానికి బారులు తీరిన భక్తులు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనీశ్వరునికి ప్రీతికరమైన శనివారం, మహావిష్ణువుకు ప్రీతికరమైన శనివారం కావడంతో నగరం లోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారికి ప్రాతః కాలం అభిషేకం చేసుకునేందుకు భక్తులు విరివిగా పాల్గొన్నారు. స్వామి వారికి పంచ హారతులు ఇచ్చారు. గాయని గాదిరాజు సుభాషిణి తన మృదుమధుర గానంతో భక్తి గీతాలు ఆలపిం చారు. భక్తులు తన్మయత్వంతో పరవశిం చిపోయారు. కాలభైరవుని ఆరాధిస్తే గండాలు, మృత్యుభయాలు తొలుగు తాయి. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు శ్రీ కాలభైరవుని పూజిస్తే గండాలు,ప్రమాదాలు, పీడ కలలు, మృత్యుభయం, అపమృత్య దోషాలు తొలగిపోతాయని, వాహన గండాలు వుండవని శ్రీ కాల భైరవ స్వామి కాపాడుతారని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు.ఈ రోజు కాలాష్టమి సందర్భంగా ఇక్కడ వేంచేసియున్న శ్రీ కాలభైరవ స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఆర్. మాట్లాడుతూ శ్రీ కాల భైరవుని ఆరాధిస్తే బంధు ఘోష, నర ఘోష, దృష్టి దోష, జన ఘోష, అసూయ రాగ ద్వేషాలు, నవగ్రహ దోషాలు తొలగిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, శంకర మల్లిఖార్జున శర్మ, గోవిందరాజుల వాసుదేవాచార్యులు, గోవర్ధన శర్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### జేసీ గీతాంజలి శర్మ

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో 44వ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటర్ శిబిరాన్ని జెసి గీతాంజలి శర్మ శని వారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓట్లు నమోదు, మృతి చెందిన వారి ఓట్ల తొలగింపు, ఇతర ఓటర్ల జాబితాను పరిశీలించారు. మండలం లో ధాన్యం సేకరణపై తహసీల్దార్ సిల్దార్ బి.విజయ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

# 30 వేల మైలురాయిని దాటిన టీడీపీ సభ్యత్వాలు

### మైలవరం నియోజకవర్గంలో ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు.

### పార్టీ శ్రేణులను సమాయత్తం చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మైలవరం నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగు తోంది. మంత్రి, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా సభ్యత్వ నమోదులో పాల్గొంటు న్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా రికార్డు స్థాయిలో 30 వేల సభ్యత్వాల మైలురాయిని దాటారు. మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు అందరూ సమన్వయంతో పని చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. విస్తృతంగా టీడీపీ సభ్యత్వాలను నమోదు చేయించాలని శాసనస భ్యులు కృష్ణప్రసాదు కోరారు. టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్య త్వం ఇస్తున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి, గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్ లైన్ లో టీడీపీ మెంబర్ షిప్ పొందవచ్చు. అలాగే రెన్యువల్ చేసుకోవచ్చ న్నారు. టీడీపీ సభ్యత్వాన్ని మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి... వాట్సాప్ ద్వారా అయితే https://bit.ly/4eK2Lj5 లింక్ ను, టెలిగ్రామ్ ద్వారా అయితే https://t.me/MyTDP_bot లింక్ ను లేదా https://telugudesam.org/membership-2024-26/ వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు.

## ప్రియాంకా గాంధీ ఘన విజయంపై హర్షం వ్యక్తం చేసిన కే.చంద్రశేఖర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేరళలోని వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకా గాంధీ ఘనవిజయం సాధించిన సందర్భముగా హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ పార్టీ కి మంచి శుభసూచకం ప్రియాంకా గాంధీ పార్లమెంట్లో ప్రజా ఉద్యమాలు, సా మాజిక అంశాలపై తమ గళం వినిపిస్తారు.కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం కోసం అహర్నిశలు కృషి చేస్తారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ రాబోవు పార్లమెంట్ ఎలక్షన్లలో 2029 లో అధికారంలోకి రావడం తథ్యం అన్ని కె చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రియాంకా గాంధీకి అభినందనలు తెలిపారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



**పామర్రు నవంబర్ 23 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పామర్రు లోని శివాలయంలో శనివారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అత్యం త వైభవంగా జరిగింది. అయ్యప్ప నామస్మరణ నడుమ ఇరుముడి కార్య క్రమం జరుగగా పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొ న్నారు. అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## సమగ్ర కుల గణానకై కలెక్టర్‌కు మెమోరాండం ఇవ్వాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమగ్ర కుల గణానకై జిల్లా కలెక్టర్కు మెమోరాండం అందజేయడానికి కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కుక్కల వెంకట సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో గల కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పత్రిక స మావేశం నిర్వహించారు. బ్రిటిష్ కాలం నుంచి ఏర్పడిన కులగణన జన గణన లెక్కలను ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి చేయాల్సి ఉండగా జనగ ణన జరుగుతుంది కానీ కులగణన జరగడం లేదని వెనుకబడిన ఓబీసీలను అణిచివేతకు గురిచేస్తూ సమాజంలో అట్టడుగుకు నెట్టివేశారన్నారు. కులగణ న వెనువెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి మెమొరాండం అంద చేద్దామని పిలుపునిచ్చారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు కుక్కల వెంకట సత్యనారాయణ, వెంకటేశ్వరరావు టి రాజ్యలక్ష్మి కె ఆదిలక్ష్మి ఎం దేవిక ఎం భాస్కర్ ఆంజనేయులు కే కిషోర్ ఎన్ వెంకట సూర్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో సేవా సుగంధాలు వ్యాప్తి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లంకపల్లిలో పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి సందర్భంగా లంకపల్లిలో నూతన సత్యసాయి బాబా మందిరాన్ని స్థానిక శాసనసభ్యులు బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. సత్యసాయి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గురూజీ, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పరిశే చలపతి, నాయకులు, భక్తులు, గురూజీ శిష్యులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి డాక్టరేట్ అందుకున్న విద్యావేత్త బుస్సా సురేష్



**జగ్గయ్యపేట, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో వాగ్దేవి కళాశాల అధినేత బుస్సా సురేష్ వృక్ష శాస్త్రంలో పరిశోధన ద్వారా పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్‌ను సాధించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రీసెర్చ్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ చేతుల మీదుగా వాగ్దేవి మహిళా కళాశాల ప్రిన్సి పాల్ బుస్సా సురేష్ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. జగ్గయ్యపేట నుండీ మెడిసినల్ ప్లాంట్స్ పరిశోధనలో మొదటి డాక్టరేట్ పొందిన బుస్సా సురేష్‌కు పట్టణ ప్రజలు, పరిచయస్తులు ఆనందంను వెలిబుచ్చారు. గుం టూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి విజయవంతంగా పిహెచ్‌డి పూర్తి చేశారు. పరిశోధన ట్రైనోస్పోరా ఫార్మలి అనే కొత్త ఔషధ మొక్కను వెలికితీసింది. ఇది యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్,యాంటీ బాక్టీరియల్ లక్షణాలు యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఔషద గుణాలు ఉన్నా యని వైద్య రంగానికి దోహదపడటానికి అవకాశం కలిగి ఉందన్నారు. డాక్టరేట్‌ను అందుకున్న బుస్సా సురేష్ కు బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, అయన కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు అపూర్వమైన మద్దతు తెలుపుతున్నారు.

## 25న చీమలపాడు బాబా వారి జన్మదినోత్సవ వేడుకలు



**ఏ.కొండూరు, నవంబర్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు ఏఏ ఎంటి కేదర్బార్లో ఈనెల 25న సుఫీ మహనీయులు హజరత్ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి 88వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మొహయుద్దీన్ తాజ్ ఖాదరి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా వారి దివ్య ఆశీస్సులతో ఈ దర్బార్లో గత ఆరు దశాబ్దా లుగా అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు పాల్గొని ప్రసా దాన్ని స్వీకరించాలన్నారు. 25వ తేదీన జరిగే బాబా వారి జన్మదినోత్సవ వేడుకలకు బాబా వారి భక్తులు పాల్గొనాలని కోరారు. బాబా వారి దివ్య సమాధి వద్ద చాదర్, పూలు, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం దర్బార్ పీఠాధిపతి మహ మ్మద్ ఖలీల్ బాబు వాస్తు శిల్పి గులాం జాఫర్ షరీఫ్ తాజ్ ఖాదర్ బాబు బాగ్దాద్ పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మీకమలకు ప్రముకుల నివాళులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలో శుక్రవారం కన్నుమూసిన సుప్రసిద్ధ వైద్యురాలు డాక్టర్ పింగళి లక్ష్మీకమల భౌతికకాయాన్ని పలువురు వైద్యులు, పురప్రముకులు సందర్శించి నివాళులు అర్పించారు. వైద్యు ప్రముకులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ నల్లూరి రవీంద్రనాథ్, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ సబ్బినేని భవానీప్రసాద్, డాక్టర్ నల్లపనేని కీర్తి, డాక్టర్ కె.చంద్రశేఖరరావు, డాక్టర్ సుధాకర్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, ప్రముకులు ల్యాబ్ రవి, కోనేరు మారుతీప్రసాద్, పత్రి హనుమంతరావు, కోనేరు బలరాం, రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్ తదితరులు లక్ష్మీకమల భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. భర్త డాక్టర్ మదు సూధనరావు, కుమారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శరత్చంద్రలను పరామ ర్శించారు. లక్ష్మీకమల భౌతికకాయానికి అంతిమయాత్ర నిర్వహించగా, గౌరవ సూచకంగా డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ వీడ్కోలు వాహనాన్ని స్వయంగా స్మశానవాటిక వరకు నడిపారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో డ్రోన్ సర్వేలెన్సు





**విజయవాడ కార్పొరేషర్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డ్రోన్ సర్వేలెన్సులో భాగంగా శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పారిశుద్ధ్య సిబ్బందితో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో, సర్వే ద్వారా గమనించిన వ్యర్థాలను తొలగించుటకు 286 సచివాలయ సానిటరీ సెక్రటరీలతో సమావేశంలో డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగు ఎలా పరచాలి, వ్యర్థాలను ఎంత త్వరగా తొలగించాలి సెక్రటరీలు, సానిటరీ ఇన్స్పెక్టర్ల సమన్వయం ఎలా ఉండాలి లాంటి అంశాలపై చర్చించారు. డ్రోన్ల పర్యవేక్షణ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రోన్ గమనించిన వ్యర్థాలను, డ్రోన్ పర్యవేక్షణ బృందం వెంటనే సెక్రటరీలకు తెలియపరచాలని, సంబంధిత సచివాలయం సిబ్బంది వెంటనే స్పందించి ఆ వ్యర్థాలను తొలగించాలని, సమన్వయంతో పనిచేస్తే పారిశుద్ధ్య నిర్వాహనను మెరుగుపరచవచని అన్నారు. ప్రజలకు దోమల ఇబ్బంది కలగకుండా, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాసరావు, డ్రోన్ పర్యవేక్షణ బృందం, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## తూర్పులో ఓటర్ల నమోదు కొరకు ప్రత్యేక క్యాంపులు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్/ కలెక్టర్, ఎన్ టి ఆర్, వారి ఆదేశాల మేరకు 81-విజయవాడ తూర్పు నియోజక వర్గ పరిధిలో ది.01.01.2025 నాటికి 18 సం,, నిండిన ప్రతి వ్యక్తి, అర్హులు అయి ఉండి ఇప్పటి వరకు ఓటు హక్కు పొందని వారిని గుర్తించి ఓటు హక్కు నమోదు చేసుకొనుట కొరకు ది.23.11.2024, 24.11.2024 (శనివారం, ఆదివారం) ప్రతి పోలింగ్ బూత్ లోకషన్ల వద్ద ఓటర్ల నమోదు కొరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించవల సినదిగా ఆదేశిం చారు. సదరు కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రముల తనిఖి నిమిత్తం శనివారం ఉదయం 10.30 గం,, లకు తూర్పు ఎన్నికల నియోజక వర్గ పరిధిలో గల మంటిస్సోరి డిగ్రీ మహిళా కళాశాల, పున్నమ్మతోటలో గల 141, 142, 143, 144 పోలింగ్ కేంద్రములను చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ వారు, కమీషనర్, మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ వారు, జిల్లా రెవిన్యూ అధికారి వారు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సబ్ కలెక్టర్ వార్లచే సదరు పోలింగ్ కేంద్రములను పరిశీలించారు. ఆ పోలింగ్ కేంద్రములకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు తగు సూచనలు / సలహాలను జారీ చేశారు. యంగ్ ఓటర్లను అనగా 18-19 సం,,గల యువతీ యువకులను గుర్తించి వారికీ ఓటు హక్కు కలిపించవలసినిదిగా ఆదేశిం చారు. సదరు పరిశిలన కార్యక్రమంనకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సబ్ కలెక్టర్, విజయవాడ, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, అడిషనల్ కమీషనర్ జనరల్, నగరపాలక సంస్థ, ప్రాజెక్ట్ ఆఫీసర్, నగరపాలక సంస్థ, తహసిల్దార్, తూర్పు మండలం, సూపర్ వైజర్ల తూర్పు నియోజకవర్గమునకు సంబంధించిన డిప్యూటీ తహసీల్దార్, వారి యొక్క సిబ్బంది పాల్గొన్నారు.

## బంటుమిల్లి ఉప ఖజానా కార్యాలయంలో తనిఖీలు



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీలలో భా గంగా శనివారం బంటుమిల్లి సబ్ ట్రెజరీని కృష్ణాజిల్లా ఖజానా, లెక్కల శాఖ అధికారి ( డి పి ఏ ఓ) వి రవికుమార్ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. వివిధ శాఖల యొక్క బిల్లులు ఆడిటింగ్, ఫంక్షన్స్ చెల్లింపులు స్ట్రాంగ్ రూములను పరిశీలించి సంబంధిత సబ్ ట్రెజరీ అధికారి కే గోపాలకృష్ణకు పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పెన్షనర్లతో మాట్లాడి వారికి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయేమోనని తెలుసుకున్నారు. బిల్లులు చెల్లింపులు పెన్షన్ మంజూరు విషయంలో టైం షెడ్యూల్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి టి ఏ ఓ వెంట బంటుమిల్లి ఎస్ టి ఓ గోపికృష్ణ సిబ్బంది ఎస్ఏ చక్రధర్, సత్యనారాయణ, యూనస్, వెంకటేశ్వరరావు, పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు గంగాజలరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పృథ్వీశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న కలెక్టర్, జేసీ, జిల్లా అధికారులు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ పృధ్వీశ్వరస్వామి వారి ఆలయాన్ని శని వారం జిల్లా అధికా రులు దర్శించుకు న్నారు. జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ, ఐఆర్ఎస్ అధికారి కుమార్ సౌరభ్, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీవో కె.స్వాతి తదితరులు స్వామివారిని, అమ్మ వారిని, పాటలీవనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాటలీ వనంలో ప్రతిష్ఠించిన అష్టాదశ శక్తిపీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాల నమూనా దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఆలయ ఈవో యార్లగడ్డ వాసు కలెక్టర్, జేసీలను ఆలయ మర్యాదలతో సత్కరించగా, ఆలయ అర్చక బృందం వేదమంత్రోచ్ఛరణలతో అధికారులకు స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను జిల్లా అధికారులకు తెలియచేశారు. అనంతరం రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఏర్పాటుచేసిన కార్తీక వనసమారాధన కార్యక్రమంలో కలెక్టర్, జేసీ, డీఆర్వో ప్రభృతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన సదస్సు

**కోడూరు మేజర్ న్యూస్ :** ఆరోగ్య భారతి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వారోత్సవాలు రెండవ రోజు కార్యక్రమం కోడూరు రవితేజ స్కూల్లో నిర్వహించారు. హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ప్రధమ చికిత్సగా సి పి ఆర్ చేసి ప్రాణాలు నిలిపే ప్రక్రియను డాక్టర్ వంగర శేషగిరిరావు విద్యార్థులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి అవనిగడ్డ నిర్వాహలు గుడిసేవ విష్ణు ప్రసాద్, రవితేజ స్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బడే కరుణ, రవితేజ స్కూల్ ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్, పూతబోయిన కృష్ణారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# జర్నలిస్టుల కలయిక!

## సమిష్టి కార్తీక వన సమారాధన



**విజయవాడ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా ఆత్మీయంగా సమిష్టి జర్నలిస్టుల కార్తీక వన సమారాధన జరిగింది. నున్న, ఆడివినెక్కలం సమీపంలోని ఎన్ ఆర్ ఐ కాలేజి దెగ్గర మావిడి వనంలో నిర్వహించిన ఈ వన భోజన కార్యక్రమానికి అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు సంఘాల కతీతంగా సమిష్టిగా పాల్గొనటం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సీనియర్ పాత్రికేయులు, ఏపియూడబ్ల్యూజే నాయకులు కొండ రాజేశ్వరరావు, నిమ్మ రాజు చలపతిరావు, వసంత్, రమణారెడ్డి, చందు జనార్ధన్ లు మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో 2019 నాటి కార్తీకమాసంలో తమ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని ఇదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలతో సమిష్టిగా కార్తీక వన సమారాధన క్రమాన్ని నిర్వహించుకుందామని వారి మనోభావాలను వ్యక్తపరిచారు. రెండు వందల పైచిలుకు జర్నలిస్టులను ఒకే తాటిపైకి తీసుకొచ్చి కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించటం సామాన్యమైన విషయం కాదని ఇంతటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతం అయ్యేలా కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు రమేష్ రెడ్డి,ఏవివి శ్రీనివాస రావు, చిన్ని, ప్రశాంత్, సునీల్ గురునాద్ లను ప్రశంసించి తమ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. ఏపి యూడబ్ల్యూజే అర్బన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు చావా రవి మాట్లాడుతూ ఆర్చర్యానికి గురిచేసేలా వనసమారాధన ఏర్పాట్లు జరిగాయన్నారు. ఏపి యూడబ్ల్యూజే ఎవరికి వారు కాకుండా అందరినీ కలుపుకొని సమిష్టిగా అందరూ కలుసుకునే లాగా ఈ కార్యక్రమం నిర్వహించడం సుభ పరిణామం అని కొనియాడారు. ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు భారీ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. 12 సంవత్సరాల కిందట ఏర్పాటుచేసిన జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 170 మంది సభ్యత్వం పొంది ఉండగా నేడు అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 2,070 మంది సభ్యులు చేరారన్నారు. రాష్ట్రం మొత్తంలో జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ అమలు జరుపుతున్నందువల్ల ఆన్లైన్ లో అప్లికేషన్లు సమర్పించుకునేందుకు కాలయాపన జరుగుతుందన్నారు. అనలిస్టులకు 65 సంవత్సరాలు కాలపరిమితి పెట్టటం అన్యాయం అన్నారాయన. వార్తలు రాసే విలేఖరికి కాలపరిమితా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి 25 ఎకరాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధపడినట్లు తెలుపుతూ ఈ సొసైటీలో ఇల్లు పొందే జర్నలిస్టులకు సబ్సిడీ పోను ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఆరు నుంచి ఏడు లక్షలు కొనుగోలు భారం పడుతుందని వివరణ ఇచ్చారు. ఆధారాల నిమిత్తం రేషన్ కార్డులు, సంస్థ యొక్క సర్వీసు లెటర్లు తొలిగించి సీనియారిటీ ప్రాతిపదికన అక్రిడేషన్లు, ఆధార్ కార్డు అనుసందానంతో ఇళ్లు మంజూరు చేసేలా ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అనంతరం ఏపియూడబ్ల్యూజే జాతీయ నాయకులు ఐజేయు ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ మంచి ఆలోచనతో వన సమారాధన జరపడం గర్వించదగ్గ విషయమన్నారు. జర్నలిస్టులు అందరూ ఇళ్లు పొందేలా నాయకులు, జర్నలిస్టు సంఘాలు హౌసింగ్ విధివిధానాలపై అవగాహన సదస్సులు నిర్వహించి అనుమానాలను నివృత్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి వసంత్ కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం అందించారు. సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ మాజీ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ఆంజనేయులు, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం




**మోపిదేవి, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవి మండలం కోసూరువారి పాలెం గొల్లపాలెంలో ఇటీవల దేవనబోయిన వీర రాఘవులు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. బాధితులకు గ్రామీణ యువజన వికాస సమితి తరపున నూతన వస్త్రాలు, దుప్పట్లు అందచేశారు. జనసేన పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రూ.13,200లు ఆర్ధిక సహాయం, బియ్యం, కూరగాయలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి శాఖ తరపున వంట పాత్రలు, హైజినిక్ కిట్ అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, మండల ఉపాధ్యక్షులు భోగిరెడ్డి సాంబశివరావు, రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వైస్ చైర్మన్ రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి : డాక్టర్ మంగాదేవి







**విజయవాడ మేజర్ న్యూస్ :** విద్యార్థులు సృజనకు పదునుపెట్టి, భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్. మంగా దేవి అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో ఆర్ట్స్ , సైన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ ఎక్స్పో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మంగాదేవి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, నూతన ఆవిష్కరణలు చేసి, సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన చిప్స్ ఫార్మసీ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లేశ్వరావు మాట్లాడుతూ ఓటమికి భయపడకుండా, ప్రయత్నంతో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. మరో అతిథి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ దంత వైద్యులు డాక్టర్ నీలిమ మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. లక్ష్యం సాధించేవరకు కష్టపడి కృషి చేయాలని తెలియజేశారు. మరొ అతిథి కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వైద్యు లు డాక్టర్ విజయ్ చంద్ మాట్లాడుతూ కలామ్ చెప్పినట్లు కలలు కనాలి. వాటిని సాధించడానికి కష్టపడాలి. ఎన్ని ఆటంకాలు ఎదురైనా దాటుకొని విజయాన్ని సాధించాలని తెలియజేశారు. ఈ ప్రదర్శనను వీక్షించిన బాలకుటేరు సీఏవో దుర్గారఘురామ్, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి విద్యార్థుల , ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులు చేసిన నరసింహావతారం, యక్ష ప్రశ్నలు,శ్రీకృష్ణుని వృత్తాంతం, గేమ్స్ ఆన్ ప్రాబబిలిటీ, ఇంగ్లీషస్



ప్రదర్శనను ప్రారంభించిన డా. నీలిమ, ప్రొ. మల్లేశ్వరరావు, డా. విజయ్ చంద్, రఘురామ్, మరు

అరౌండ్ ద వరల్డ్, జి20, న్యూటన్స్ క్రెడల్ ,వ్యాకరణ వృక్షం, హైడ్రాలిక్ బ్రిడ్జ్, గణిత రోబోట్ అందర్నీ ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు , వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జున రావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులు పీఎం స్వానిధి రుణాలను సద్వినియోగం చేసుకోండి

**గుడివాడ మేజర్ న్యూస్ :** చిరు వ్యాపారులు ప్రధాని స్వనిధి రుణాలు తీసుకుని వ్యాపారాన్ని పెంచుకోవాలని మెప్మా సియంయం బసవేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక బేతవోలులోని పెద్దపేటలో చిరువ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెప్మా సియంయం బసవేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని చిరువ్యాపారుల అభివృద్ధి కోసం పి.ఎం స్వనిధి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రుణాలు మొదటి విడత 10వేలు, రెండో విడత 20వేలు, మూడో విడత 50వేలు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ రుణాల ద్వారా వ్యాపారస్తులు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. పిఎం స్వనిధి పథకం ద్వారా లబ్ధి పొందిన వారికి ఎనిమిది రకాల స్కీమ్స్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ బ్యాంకు మేనేజర్ డి పృథ్వీరాజ్, ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఎం.పద్మ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.ఎన్. బిందు, ఏఎన్ఎం శ్కెలజ, డిజిటల్ కో- ఆర్డినేటర్ విజయభాస్కర్, మెప్మా సిఓలు, ఆర్.పిలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ రంగానికి జవసత్వాలు కల్పిస్తాం



**మోపిదేవి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజకవర్గంలో ఇరిగేషన్ రంగానికి జవసత్వా లు కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మోపిదేవి వార్పు వద్ద పులిగడ్డ ఆక్విడెక్ట్ ఎల్.ఎఫ్.ఆర్.కు రూ.8లక్షల 70 వేలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు గేట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో ఇరిగేషన్ రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారన్నారు. కనీసం చిల్లులు, సొట్టలు పడి దెబ్బతిన్న లాకులు, గేట్లను కనీసం బాగు చేయకపోవటంతో ఇటీవల వరదల్లో ఎల్ఎఫ్ఆర్ వద్ద గేట్లు ఊడిపోయి ఎదురైన తీవ్రమైన ముంపు సమస్య ఎదుర్కోవటానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఎల్ఎఫ్ఆర్ వద్ద రూ.ఎనిమిది లక్షల 70 వేలతో ఏడు నూతన గేట్లు ఏర్పాటు చేశామ న్నారు. ఆర్ఎఫ్ఆర్ వద్ద నాలుగు నూతన గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దివిసీమ కల్పతరువు పులిగడ్డ ఆక్విడెక్టును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ నుంచి రూ.రెండు కోట్ల 83 లక్షలతో తొమ్మిది అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల్లో పులిగడ్డ ఆక్విడెక్టు సమగ్ర అభివృద్ధికి రూ.కోటీ ఇరవై లక్షలు కేటాయించినట్లు తెలిపారు.





## సుధాకర్ ఐడియాల్ పాఠశాలలో ఎస్ఎల్సీ స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** సుధాకర్ ఐడియల్ పాఠశాలలో ఎస్ఎల్సీ స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరావు, గంగ, కనకదుర్గ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులు తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కెయూ చెస్ జట్టు ఎంపిక





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం చదరంగం జట్టు ఎంపిక కోసం నిర్వహించిన పోటీల్లో పలు కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జట్టులోకి ఎంపిక చేసారు. విజయవాడ లయోలా కళాశాల కు చెందిన సాయి వెంకట్ కుమార్, లీలా భారత్, కెబిఎన్ కళాశాల కు చెందిన జ్యోతి కిరణ్, రఘు వంశీ, సిద్ధార్థ లా కళాశాల కు చెందిన నేతాజీ, రుత్విన్ రాజ్ లు ఎంపిక అయ్యారు. ఎంపిక కమిటీ సభ్యులుగా గుడివాడ ఏ ఎన్ ఆర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి.గోపి, లా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాంబశివరావు లు వ్యవహరించారు. అంతర్ కళాశాల విజేత లయోలా,రెండు రోజులుగా నిర్వహిస్తున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల ల చదరంగం పోటీలలో విజయవాడ లయోలా కళాశాల ప్రథమ స్థానం సాధించగా, కెబిఎన్ కళాశాల ద్వితీయ స్థానం, సిద్ధార్థ లా కళాశాల తృతీయ స్థానం లో నిలిచాయి. విజేతలకు కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు,రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి లు అభినందించారు. టోర్నమెంట్ కార్యదర్శిగా పరుచూరి గోపి వ్యవహరించారు.

## చాలా మందికి ఆదర్శంగా నిలిచిన పోకాల రామారావుకు ప్రశంసల వెల్లువ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** తమ ఎక్కడనుంచి వచ్చామో అనే దానిని మరువకుండ తమ స్వంత గ్రామానికి ప్రతి ఒక్కరూ పోకాల రామారావును ఆదర్శంగా తీసుకోవాలని వక్తల అభిప్రాయం. వివరాల్లోకి వెళ్తే జొన్నల వారి మోడీ గ్రామం లో ఉన్న అంగన్వాడి కేంద్రనికి పనిముట్ల అవసరం ఉందని దాతలు ఎవరైనా తమ వంతు సహాయం చేయవచ్చని పెట్టిన పోస్ట్ కి స్పందించిన పోకల రామారావు నా బాల్యం మొత్తం ఇక్కడే నడిచిందని నేను పెరిగిన గ్రామానికి ఏదైనా సహాయం చేయాలని ఎప్పటినుంచో ఆలోచిస్తూ ఉండగా సోషల్ మీడియాలో పెట్టిన ఈ పోస్టు తనకు ఒక అవకాశం గా మారిందని తెలిపారు. కాగా తాను పెరిగిన గ్రామానికి తన వంతుగా ఏదో ఒక సహాయం చేయాలని ఆశించిన తనకు అంగన్వాడీ కేంద్రంలో అవసరమైన కొన్ని పనిముట్లను అందజేయడంలో తన ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు. అనంతరం పనిముట్లను టీచర్లు, సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గ్లోరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నం డిపో నుంచి గుడివాడకు బస్సులను ఏర్పాటు చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గుడివాడ నుంచి మచిలీపట్నం, మచిలీపట్నం నుంచి గుడివాడకు రాత్రి వేళలో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణకు, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీ.సీ నాయకులు ఆర్టీసీ చైర్మన్ సోదరుడు కొనకళ్ల బుల్లయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి సుబ్రమణ్యం అని కొనియాడారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి బస్సు ఏర్పాటు కోసం వినతి పత్రం సమర్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ రాత్రి ఆరు గంటల తర్వాత గుడివాడ నుంచి మచిలీపట్నం కు ఆర్టీసీ బస్ సర్వీస్ లేకపోవడంతో, ఏలూరు, నూజివీడు, భద్రాచలం నుంచి వచ్చే రద్దీతో కూడిన బస్సులలో ప్రయాణం చేయలేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా మచిలీపట్నం నుంచి గుడివాడకు రాత్రి 7:30 గంటల తర్వాత బస్ సర్వీస్ లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతొందన్నారు. దీనివల్ల రాత్రి వేళలో ఆటోలో ప్రయాణం ప్రమాదభరితంగా ప్రయాణికులు భావిస్తున్నారని వివరించారు. కాబట్టి రాత్రి 9 గంటల వరకు గుడివాడ డిపో నుంచి మచిలీపట్నంకు, మచిలీపట్నం డిపో నుంచి గుడివాడకు బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణకు వినతిపత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినట్లుగా శేకుబోయిన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జన్ను గోవిందు,బెల్లంకొండ రవి, నిక్కు రాధాకృష్ణ, భోగి రెడ్డి సుభాని, నిల పాల దుర్గ,ఎం.గోపి,నారే పాలెం నాని, చోడవరపు సుబ్రహ్మణ్యం, అమీన్, పడమట కోటేశ్వరరావు తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టాభిరామ్‌ని సత్కరిస్తున్న టీఎన్టీయూసీ నాయకులు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ 1 ఇంచార్జ్ కొగంటి లెనిన్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహనరావు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువాతో సత్కరించి మొక్కను బహుకరించారు.

## గొట్టుముక్కల రఘురామరాజుని సత్కరించిన టీఎన్టీయూసీ నాయకులు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గొట్టుముక్కల రఘురామరాజుని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ 1 ఇంచార్జ్ కొగంటి లెనిన్ బాబు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహనరావు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువాతో సత్కరించిమొక్కను బహుకరించారు.

## గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి

### ఎన్నికల అధికారి ఆర్డీవో బాలసుబ్రమణ్యం



**నందివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి గుడివాడ ఆర్డీవో బాల సుబ్రమణ్యం తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారంగానే ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ కార్యాలయంలో ఆర్డిఓ మీడియాతో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్లను స్వీకరించామ న్నారు. సంయుక్త కార్యదర్శితో పాటుగా, 12 మంది కమిటీ సభ్యులకుగాను, వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానెల్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారని ఆర్డీవో బాలసుబ్రమణ్యం తెలియజేశారు. నామినేషన్ల స్క్రూటీని అనంతరం వైస్ చైర్మన్ గా యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా కిలారపు రంగ ప్రసాద్, వారి ప్యానెల్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బాలసుబ్రమణ్యం మీడియాకు తెలియజేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
**ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999